# ఇండియన్ పాలిటీ

## సమాఖ్య వ్యవస్థ: కేంద్ర రాష్ట్ర సంబంధాలు

**భారత ప్రభుత్వ వ్యవస్థ:** రాజ్యంలో అత్యున్నత శాసనం రాజ్యాంగం. సమాఖ్య వ్యవస్థకు సంబంధించిన అంశాలను సవరించడానికి రాజ్యాంగం దృఢమైన పద్ధతిని నిర్దేశించింది. భారతదేశంలోని రాష్ట్రాలకు ప్రాదేశిక సమగ్రత హక్కు లేదు. భారత సమాఖ్యను విచ్ఛిన్నం కాగల రాష్ట్రాలతో కూడిన అవిచ్ఛిన్న యూనియన్‌గా పేర్కొనవచ్చు.

**అసాధారణ పరిస్థితుల్లో...:** కొన్ని అసాధారణ పరిస్థితుల్లో రాష్ట్ర జాబితాలోని ఏ అంశంపై అయినా, కింద పేర్కొన్న సందర్భాల్లో పార్లమెంట్ శాసనాలు చేయవచ్చని భారత రాజ్యాంగం పేర్కొంటోంది. అవి - రాష్ట్రపతి పాలన, రాష్ట్రం కోరినప్పుడు, అంతర్జాతీయ ఒడంబడికలను అమలు చేస్తున్నప్పుడు, జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో, రాజ్యసభ తీర్మానం చేసినప్పుడు.

**జోనల్ కౌన్సిళ్లు:** ఇవి చట్టబద్ధ సంస్థలు. భారతదేశాన్ని 6 మండలాలుగా విభజించి, ప్రతి మండలానికి ఒక జోనల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర - రాష్ట్రాల పరస్పర సహకారంతో సజాతీయ విధానాలను రూపొందించడం వీటి లక్ష్యం.

**'మనదేశం సాధారణ పరిస్థితుల్లో సమాఖ్యగా, అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ఏక కేంద్ర ప్రభుత్వంగా వ్యవహరిస్తుంది'**

– *డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్*

**భారత సమాఖ్య వ్యవస్థపై ప్రముఖుల వ్యాఖ్యలు..**

★ అర్ధ సమాఖ్యగా వర్ణించింది - కె.సి. వేర్

★ బేరసారాల సమాఖ్య వ్యవస్థగా పేర్కొన్నది - మారిస్ జోన్స్

★ సహకార సమాఖ్య అని వ్యాఖ్యానించింది - గ్రీన్‌విలే ఆస్టిన్

★ కేంద్రీకృతమైన బలమైన సమాఖ్యగా అభివర్ణించింది - ఐవర్ జెన్నింగ్స్

---

**1.** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ - 1 భారతదేశాన్ని ఏమని పేర్కొంది?

1) రాష్ట్రాల సమాఖ్య 2) రాష్ట్రాల యూనియన్ 3) ద్వంద్వ సమాఖ్య 4) 1, 2

**2.** భారత సమాఖ్య వ్యవస్థ ఏ దేశ నమూనాను అనుసరించింది?

1) అమెరికా 2) రష్యా 3) కెనడా 4) స్విట్జర్లాండ్

**3.** కిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

A) కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాల్లో లేని అంశాలను అవశిష్టాధికారాలుగా పేర్కొంటారు.

B) ఒక అంశం అవశిష్టాధికారాల జాబితాలోని అంశమా? కాదా? అనేది నిర్ధారించేది సుప్రీంకోర్టు.

1) A, B 2) A మాత్రమే 3) B మాత్రమే 4) రెండూ అసత్యాలే

**4.** భారత సమాఖ్య లక్షణాల్లో కనిపించని అంశం ఏమిటి?

1) ఒకే రాజ్యాంగం 2) బలమైన కేంద్రం

3) ఏక పౌరసత్వం 4) వికేంద్రీకృత న్యాయవ్యవస్థ

**5.** కింది ఆర్టికల్స్‌ను సంబంధిత అంశాలతో జతపరచండి.

A) ఆర్టికల్ 75 — 1) కేంద్ర సంఘటిత నిధి

B) ఆర్టికల్ 268 (A) — 2) నూతన అఖిల భారత సర్వీసుల ఏర్పాటు

C) ఆర్టికల్ 266 — 3) లోక్‌సభకు మంత్రిమండలి సమష్టి బాధ్యత

D) ఆర్టికల్ 312 — 4) సేవాపన్ను

1) A-3, B-1, C-4, D-2 2) A-2, B-1, C-4, D-3

3) A-3, B-4, C-1, D-2 4) A-2, B-4, C-1, D-3

**6.** ఉమ్మడి జాబితాలోని ఏదైనా అంశంపై కేంద్రం, రాష్ట్రాలు పరస్పర విరుద్ధమైన శాసనాలు రూపొందిస్తే కేంద్ర శాసనమే నెగ్గుతుందని తెలపడాన్ని ఏమంటారు?

1) Doctrine of Repugnancy
2) Colourable Legislation
3) Doctrine of Implied Powers
4) Doctrine of Rested Rights

**7.** 42 వ రాజ్యాంగ సవరణ (1976) ద్వారా రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి చేర్చిన అంశాల్లో లేనిది?

1) విద్య, అడవులు
2) తూనికలు, కొలతలు
3) వివాహం, విడాకులు
4) అటవీ జంతువుల సంరక్షణ, న్యాయ పరిపాలన

**8.** ఏ కేసులో తీర్పు ఇస్తూ సుప్రీంకోర్టు భారత రాజ్యాంగాన్ని సమాఖ్యగా, దీన్ని రాజ్యాంగ మౌలిక లక్షణంగా పేర్కొంది?

1) బెంగాల్ వర్సెస్ బెనర్జీ కేసు
2) మినర్వామిల్స్ కేసు
3) కేశవానంద భారతి కేసు
4) ఎస్.ఆర్. బొమ్మై కేసు

**9.** భారత రాజ్యాంగం భారతదేశాన్ని 'రాష్ట్రాల సమాఖ్య' అని పేర్కొనకుండా 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే పదబంధానికి ప్రాధాన్యం ఇవ్వడానికి కారణం...?

1) రాష్ట్రాల మధ్య ఒప్పందంతో భారత సమాఖ్య ఏర్పడలేదు
2) రాష్ట్రాల కలయిక రాజ్యాంగం ప్రాతిపదికగా జరిగింది
3) సమాఖ్య నుంచి రాష్ట్రాలకు విడిపోయే అధికారం లేదు
4) 1, 3

**10.** కింద పేర్కొన్న ఏ అధికారాలను కేంద్ర, రాష్ట్రాల మధ్య పంచరు?

1) కార్య నిర్వహణాధికారాలు
2) శాసన నిర్మాణాధికారాలు
3) ఆర్థికాధికారాలు
4) న్యాయాధికారాలు

**11.** కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాల్లో ఏదైనా మార్పులు అంటే సవరణలు చేయాలంటే కిందివాటిలో ఏది అవసరం?

1) పార్లమెంట్ 2/3 వంతు మెజార్టీతో సవరించాలి
2) దేశంలోని 1/2 వంతు రాష్ట్రాలు ఆమోదం తెలపాలి
3) కేంద్ర కేబినెట్ సిఫారసుతో రాష్ట్రపతి సవరించాలి
4) 1, 2

**12.** భారత పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థలో కనిపించనివి ఏవి?

1) షాడో కేబినెట్
2) పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు
3) పార్లమెంటరీ ఫోరమ్‌లు
4) పై మూడూ

**13.** భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన మొదటి కమిటీ ఏది?

1) ఎం.సి. సెతల్వాడ్ కమిటీ
2) సర్కారియా కమిషన్
3) రాజమన్నార్ కమిటీ
4) మదన్‌మోహన్ పూంచి కమిటీ

**14.** **ప్రతిపాదన (A):** భారత సమాఖ్యలో రాష్ట్రాలకు రాజ్యసభ ప్రాతినిధ్యం వహిస్తుంది.

**హేతువు (R):** అనుచితమైన కేంద్ర ప్రభుత్వ జోక్యం నుంచి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతూ, సమాఖ్య సమతౌల్యతను కాపాడాల్సిన పాత్రను రాజ్యసభ నిర్వహిస్తుంది.

1) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ కాదు.
3) A సరైంది, కానీ R తప్పు.
4) A తప్పు, కానీ R సరైంది.

**15.** కిందివాటిలో పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ లక్షణం కానిది?

1) మెజార్టీ పార్టీ పాలన
2) సమష్టి బాధ్యత
3) మంత్రుల ద్వంద్వ సభ్యత్వం
4) రాష్ట్రపతి నాయకత్వం

**16.** కిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

A) రాజ్యాంగం ప్రకారం కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర కార్య నిర్వాహక అధికారాలను ఇచ్చే అధికారం పార్లమెంట్‌కు ఉంది.

B) ఏదైనా ఒక రాష్ట్రానికి రాష్ట్ర జాబితాలోని అంశంపై శాసనం చేయాల్సిందిగా పార్లమెంట్‌ను కోరే అధికారం లేదు.

C) కేంద్రం అనుమతి లేకుండా రాష్ట్ర కార్యనిర్వాహక అధికారాలను రాష్ట్ర శాసనసభ కేంద్రానికి కట్టబెట్టలేదు.

1) A మాత్రమే
2) B, C
3) A, C
4) A, B, C

**17.** కేంద్ర - రాష్ట్ర సంబంధాలను ప్రత్యేకంగా 'మున్సిపల్ సంబంధాలు' అని కింది ఏ అంశాల దృష్ట్యా పేర్కొన్నారు?

1) రాష్ట్ర ప్రణాళిక విధానంపై కేంద్ర నియంత్రణ
2) రాష్ట్ర శాసన అంశాలపై కేంద్ర నియంత్రణ
3) రాష్ట్ర ఆర్థిక విషయాలపై కేంద్ర నియంత్రణ
4) రాష్ట్ర పాలన విషయాలపై కేంద్ర నియంత్రణ

**18.** భారత పార్లమెంటరీ వ్యవస్థలో కార్యనిర్వాహక వర్గం తన విధానాలకు, చర్యలకు ఎవరికి బాధ్యత వహిస్తుంది?

1) న్యాయ వ్యవస్థకు
2) రాష్ట్రపతికి
3) శాసనసభకి
4) రాజ్యాంగానికి

**19.** కింది అంశాలను, సంబంధిత ఆర్టికల్స్‌తో జతపరచండి.

A) ఆర్థిక సంఘం — 1) ఆర్టికల్ 263
B) గ్రాంట్-ఇన్-ఎయిడ్ — 2) ఆర్టికల్ 267
C) కేంద్ర ఆగంతుక నిధి (అత్యవసర నిధి) — 3) ఆర్టికల్ 280
D) అంతర్రాష్ట్ర మండలి — 4) ఆర్టికల్ 275

1) A-3, B-4, C-2, D-1
2) A-3, B-2, C-4, D-1
3) A-1, B-4, C-2, D-3
4) A-1, B-2, C-4, D-3

**20.** పార్లమెంటరీ ప్రభుత్వ విధాన పాలనలో వాస్తవ కార్యనిర్వహణాధికారి ఎవరు?

1) ప్రధాని
2) హోంశాఖ కార్యదర్శి
3) రాష్ట్రపతి
4) పై ముగ్గురూ

**21.** కింద పేర్కొన్నవారిలో ఎవరిని రాష్ట్ర గవర్నర్ నియమించినా, వారిని తొలగించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంటుంది?

A) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులు

B) రాష్ట్ర ఎన్నికల కమిషనర్

C) ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు, ఛైర్మన్

1) A, B
2) B, C
3) C, A
4) A, B, C

**22.** ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు ఏవైనా రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానాలు తీర్పు ఇచ్చిన తర్వాత అదే శాసనాన్ని మరొక రూపంలో తీసుకు వచ్చిన సందర్భంలో, ఈ చట్టం కూడా చెల్లదని తీర్పు ఇవ్వడాన్ని ఏమంటారు?

1) Espionage
2) Colourable Legislation
3) Legation Asylum
4) Doctrine of Implied Powers

**23.** పార్లమెంటరీ ప్రభుత్వాన్ని బాధ్యతాయుత ప్రభుత్వం అని పిలవడానికి కారణం ఏమిటి?

1) వాస్తవ కార్యనిర్వాహక వర్గం (కేంద్ర కేబినెట్) బాధ్యతగా ఉంటుంది కాబట్టి

2) కేంద్ర కేబినెట్ రాజ్యాంగానికి బాధ్యత వహిస్తుంది కాబట్టి

3) దేశాధినేత పార్లమెంట్‌కు బాధ్యత వహిస్తారు కాబట్టి

4) కేంద్ర కేబినెట్ పార్లమెంట్‌కు బాధ్యత వహిస్తుంది కాబట్టి

**24.** ప్రధాని సిఫారసుపై రాష్ట్రపతి కింద పేర్కొన్న ఏ సభను రద్దు చేయగలరు?

1) రాజ్యసభ
2) లోక్‌సభ
3) ఏదైనా రాష్ట్ర విధానసభ
4) ఏదైనా రాష్ట్ర విధానమండలి

**25.** పార్లమెంట్ సభ్యుడు కాని వ్యక్తి గరిష్ఠంగా ఎంతకాలం మంత్రిపదవిలో కొనసాగవచ్చు?

1) 3 నెలలు
2) 6 నెలల 6 వారాలు
3) 6 నెలలు
4) 3 నెలల 3 వారాలు

**26.** కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం చేసిన కింది ముఖ్య కమిటీలను, వాటి సిఫారసులతో జతపరచండి.

A) రాజమన్నార్ కమిటీ (1969-71) — 1) గవర్నర్ వ్యవస్థ రద్దు

B) ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం (1973) — 2) త్రిభాషాసూత్రం అమలు తప్పనిసరి

C) సర్కారియా కమిషన్ (1983-87) — 3) రాజ్యసభలో రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం

D) మదన్‌మోహన్ పూంఛి కమిషన్ (2007-10) — 4) అఖిల భారత సర్వీసుల రద్దు

1) A-3, B-2, C-1, D-4
2) A-2, B-3, C-4, D-1
3) A-4, B-1, C-2, D-3
4) A-1, B-4, C-3, D-2

**27.** **ప్రతిపాదన (A):** రాజ్యాంగంలో న్యాయాధికారాల విభజన ప్రస్తావన లేదు.

**హేతువు (R):** రాజ్యాంగం ఏకీకృత న్యాయవ్యవస్థను ఏర్పరచడం వల్ల, అది కేంద్ర, రాష్ట్ర చట్టాలు రెండింటినీ అమలుపరుస్తుంది.

1) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ.

2) A, R రెండూ సరైనవే, A కి R సరైన వివరణ కాదు.

3) A సరైంది, కానీ R తప్పు.

4) A తప్పు, కానీ R సరైంది.

**జవాబులు**

**1-2; 2-3 ; 3-1 ; 4-4 ; 5-3 ; 6-1 ; 7-3 ; 8-4 ; 9-4 ; 10-4; 11-4; 12-1; 13-1; 14-1; 15-4; 16-4; 17-1; 18-3; 19-1; 20-1; 21-1; 22-2; 23-4; 24-2; 25-3; 26-3; 27-1.**

రచయిత: **టి. రామకృష్ణ**

www.eenadupratibha.net